తపస్వి-కేడా / సినిమా

జిందగీ ఉనపత్తిని

2026 అక్టోబర్ 30
శుక్రవారం

టీ మీడియా అనుబంధం



ఆ ముగ్గురి స్థానాల్లో ఈ ముగ్గురు

ముంబయి ఇండియన్స్ కొత్త కోచింగ్ స్టాఫ్

ముంబయి ఇండియన్స్ తమ కొత్త కోచింగ్ స్టాఫ్‌ను ప్రకటించింది. రాబోయే 2027 ఐపీఎల్ సీజన్ కోసం మాజీ క్రికెటర్లు రాబిన్ ఉతప్ప, మిచెల్ మెక్లీనగన్, ధవల్ కులకర్ణి, టీ దిలీప్‌ను తమ కోచింగ్ టీమ్‌లోకి తీసుకుంది. ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఎక్స్‌లో ఓ పోస్టు చేసింది. ఇక ఈ నలుగురు హెచ్‌కోచ్ కీరన్ పొలార్డ్‌తో కలిసి పని చేయనున్నారు.

చైనాను చిత్తుచేసి..

ఆసీయా చాంపియన్స్ ట్రోఫీలో భారత్ రెండో విజయం



జలండర్: సొంతగడ్డపై ఆసియా చాంపియన్స్ హాకీ ట్రోఫీలో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్.. టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. తొలి పోరులో బంగ్లాదేశ్‌పై ఏకపక్ష విజయం సాధించిన భారత మ్యాచ్‌లో 5-2తో చైనాను చిత్తుచేసింది. నాలుగు క్వార్టర్స్‌లోనూ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హర్మన్ ప్రీత్ సింగ్ సేన.. ప్రత్యర్థికి కోలుకునే అవకాశమే ఇవ్వకుండా ఆడింది. భారత తరపున సుఖ్‌జీత్ సింగ్ (12, 34 నిమిషాల్లో), హర్మన్‌ప్రీత్ సింగ్ (27, 31) చెరో రెండు గోల్స్ చేయగా జుగ్‌రాజ్ సింగ్ (47) ఒక గోల్ చేశాడు.



మలింగ, పరాస్‌కు ముంబై టాటా

ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా ఉన్నా గత మూడు సీజన్లుగా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోతున్న ముంబై ఇండియన్స్‌లో కోచింగ్ సిబ్బంది ప్రక్షాళన కొనసాగుతోంది. పొషకటీ చేఫ్ కోచ్ జయవర్ధనేను తొలిగించి కీరన్ పొలార్డ్‌కు ఆ బాధ్యతలు అప్పగించిన ముంబై..

రషీద్ ఖాన్ 'డబుల్ సెంచరీ'



పొర్డా వేదికగా జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో అఫ్గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200 వికెట్ల మార్క్ అందుకున్న తొలి బౌలర్‌గా తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఒక వికెట్ దక్కించుకున్న రషీద్ 200 వికెట్లు పూర్తి చేశాడు. ఇప్పటిదాకా ప్రపంచంలో ఏ బౌలర్ కూడా ఈ ఫీట్ అందుకోలేదు.



జయలలితగా త్రిష?

బయోపిక్‌లో మేకప్ సెట్ అయితే సరిపోదు. జనాలకు బాగా తెలిసిన వ్యక్తిని తెరపై మోసుకున్నప్పుడు నడక, మాట తీరు, భావోద్వేగాలు అన్నింటినీ ప్రేక్షకుడు పోల్చుకుంటాడు. అందుకే స్టార్ హీరోయిన్లకు కూడా ఇలాంటి పాత్రలు సులభం కావు. ఇప్పుడు త్రిష పేరు కూడా అలాంటి పాత్ర కోసం అనుకుంటున్నట్టు తెలుస్తోంది. అది భర్తాతే అమ్మే కేరీర్‌లో ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నమైన రోల్ అవుతుంది.



'అప్పట్లో 90% సంపద కోల్పోయాడు

లాస్‌ఏంజెలెస్‌లోని అకాడమి థియేటర్‌లో జరిగిన కార్యక్రమంలో నమిత్ మల్హోత్రా తన కేరీర్‌ను గుర్తు చేస్తుకుంరు. విజూపల్ ఎఫెక్ట్స్ రంగంలో ఎన్నో సంవత్సరాలు పనిచేసిన తర్వాత, ఇప్పుడు వాన్ భారతీయ సినిమాలో ఒక భారీ చిత్రాన్ని నిర్విస్తున్నానని చెప్పారు. ఆ వేదికపై మాట్లాడటం తనకుఆస్కార్ మూమెంట్‌లా అనిపిస్తోందని అన్నా రు. కాని ఆ మాటల వెనుక ఒక పెద్ద ప్రతనం నుంచి తిరిగి వచ్చి న కథ కూడా ఉంది. అదేంటంటే?



సోషల్ మీడియా వేధింపులు..

ప్రముభ ఓటీటీ ప్లాట్‌ఫాంరమ్ అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారమపుతున్న "ధి బ్రెట్‌ర్వ్" డ్వారా పాపులారిటీ సంపాధించుకున్న నటుడు ధనుంజయ్‌పై ఓ నటి పోలీసులను అశ్రయంచారు. సోషల్ మీడియా వేదికగా తనను లక్ష్యంగా చేసుకుని నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.